సడక్ సాఫీగా..

శంకర్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే రోడ్డు

చేవెళ్ల నుంచి శంకర్‌పల్లికి వెళ్లే రోడ్డు

మహేశ్వరం రోడ్డు

వికారాబాద్ నుంచి బుగ్గ, తాండూరుకు వెళ్లే రోడ్డు

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోకి కొత్తగాడి రోడ్డు

తాండూరు మండలంలోని చించల్ రోడ్డు

- జిల్లాలోని రోడ్లకు మహర్దశ
- రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- సమైక్య ప్రభుత్వంలో ఏడాదికి రూ.2 కోట్ల నిధులే..
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో భారీగా నిధులు మంజూరు
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.1500 కోట్లపైనే నిధులు
- ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి రూ.800 కోట్లు, పంచాయతీ రాజ్ రోడ్ల అభివృద్ధికి రూ.600 కోట్లు, మరమ్మతులకు రూ.250 కోట్లకుపైగా నిధులు

వికారాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికిగాను అధిక ప్రాధాన్యతనిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రోడ్ల అభివృద్ధికిగాను పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసింది. జిల్లాలో రోడ్డులేని గ్రామమంటూ లేని విధంగా రోడ్లను నిర్మించింది. జిల్లాలోని ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి లింక్ రోడ్లను కూడా నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చింది. జిల్లాలోని ప్రతీ గ్రామపంచాయతీలోనూ సీసీ రోడ్లను నిర్మించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ గ్రామం నుంచి జిల్లా కేంద్రానికి రోడ్లను నిర్మించారు. సమైక్య పాలనలో జిల్లాలోని ఆత్యధిక గ్రామాలకు రోడ్లులేని పరిస్థితి ఉండేది. అత్యావసర పరిస్థితుల్లో జనం నానా ఇబ్బందులు పడేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి సీసీ రోడ్లు, పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్అండ్‌బీ రోడ్లను నిర్మించడంతో రవాణా ఇబ్బందులు తొలిగాయి. సమైక్య ప్రభుత్వంలో కేవలం అరకొర నిధులను మాత్రమే కేటాయించేవారు, కనీసం రోడ్ల మరమ్మతులకు కూడా నిధులివ్వని దుస్థితి ఉండడంతో గుంతల రోడ్లతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొని ఉండేది. వానకాలం వస్తే బురదమయంగా మారిన రోడ్లతో ఎన్నో ఇబ్బందులు పడేవారు. బయటకు వెళ్లి మళ్లీ ఇంటికి చేరే వరకు ప్రాణాలను అర చేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఉండేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రతీ గ్రామానికి రోడ్లను నిర్మించడంతోపాటు గ్రామపంచాయతీ నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి లింక్ రోడ్ల ఏర్పాటుతో జిల్లాలో అభివృద్ధి మరింత వేగవంతమైంది.

జిల్లాలోని రోడ్ల అభివృద్ధికి రూ.1500 కోట్లపైనే నిధులు..

కొత్త రోడ్ల ఏర్పాటుకు, రోడ్ల మరమ్మతులకుగాను బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులను మంజూరు చేసింది. నాలుగు లేన్ల రోడ్లతోపాటు రహదారుల మరమ్మతులకు, రెండు లేన్ల రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుకు పెంచడం, మండలాల నుంచి జిల్లా కేంద్రానికి రోడ్లు, సింగిల్ లేన్-రెండు లేన్ల రోడ్లకు, బ్రిడ్జిల నిర్మాణానికి, రోడ్డు ఓవర్ బ్రిడ్జి, రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను విడుదల చేసింది. జిల్లా ఏర్పాటైన అనంతరం జిల్లాలోని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికిగాను రూ.1500 కోట్లకుపైగా ప్రభుత్వం నిధులిచ్చింది. కొత్త రోడ్ల ఏర్పాటుకు, రోడ్ల మరమ్మతులకుగాను బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులను మంజూరు చేసింది. నాలుగు లేన్ల రోడ్లతోపాటు రహదారుల మరమ్మతులకు, రెండు లేన్ల రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుకు పెంచడం, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు రోడ్లు, సింగిల్ లేన్-రెండు లేన్ల రోడ్లకు, బ్రిడ్జిల నిర్మాణానికి, రోడ్డు ఓవర్ బ్రిడ్జి, రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను విడుదల చేసింది. జిల్లాస్థాయిలో ఇప్పటివరకు ఆర్అండ్‌బీ రహదారుల నిర్మాణాలకు, మరమ్మతులకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ.800 కోట్లకుపైనే నిధులను మంజూరు చేయడం గమనార్హం. పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికిగాను మరో రూ.600 కోట్లకుపైగా ప్రభుత్వం నిధులిచ్చింది. రోడ్ల మరమ్మతులకుగాను ఇప్పటివరకు జిల్లాకు రూ.250 కోట్లకుపైనే నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం గమనార్హం.

గతంలో ఇబ్బందులు ఉండేవి..

గతంలో రోడ్లతో చాలా ఇబ్బందులు ఉండేవి. రాష్ట్రం ఏర్పాటు తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించారు. రోడ్ల నిర్మాణం చేపట్టారు. కల్వర్టులు, బ్రిడ్జల నిర్మాణం, రోడ్ల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయించారు. కేసీఆర్‌ది ప్రజా రంజక పరిపాలన అని చెప్పొచ్చు.

– మంగళి మాధవి, దేవునిఎర్రవల్లి గ్రామం (చేవెళ్ల రూరల్)

రోడ్లకు మహర్దశ

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్లకు మహర్దశ ఏర్పడింది. గతంలో గ్రామాలు, తండాలకు రోడ్లు ఉండేవి కావు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామం, తండాకు బీటీ రోడ్లను నిర్మించింది. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రహదారులను బాగు చేయడం వల్ల రవాణా వ్యవస్థను చక్కదిద్దారు.

– రవినాయక్, సర్పంచ్, గోగ్యనాయక్ తండా (కులకచర్ల)

పల్లె, పట్టణాలకు లింక్ రోడ్లు..

సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి పల్లెకు రోడ్డు వేయడంతో పాటు పట్టణాలకు లింక్ రోడ్లను నిర్మించారు. దీంతో ఏ అవసరమొచ్చినా తక్కువ సమయంలోనే పట్టణాలకు వెళ్లి పని చూసుకుని తిరిగి వచ్చే వెసులుబాలు కలిగింది. శంకర్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోకి రోడ్లను నిర్మించారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నా.

– గోవర్ధన్‌రెడ్డి, ఫ్రాన్సటూర్ గ్రామం (శంకర్‌పల్లి)

తండాలకు తారురోడ్లు

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రతి తండాకు తారురోడ్డును నిర్మించారు. గతంలో వేరే గ్రామానికి వెళ్లాలన్నా, టౌన్‌కు వెళ్లి పద్దామన్నా నానా అవస్థలు పడేవాళ్లం. సీఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎంతో అభివృద్ధి చేశారు. చిన్న చిన్న వీధుల్లోనూ చక్కని సీసీ రోడ్లను వేయించి మా కష్టాలను దూరం చేశారు. గతంలో గుంతల రోడ్లు, చిన్న వర్షానికే బురదగా మారి ప్రమాదాలు జరిగేవి. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు.

– ముడావత్ సీతారాం, గ్రామం పెర్కంపల్లి తండా(యాలాల)

తీరిన మా తండా రోడ్డు కష్టాలు..

ఏండ్ల కాలంగా మా తండాకు రోడ్డు సమస్య ఉండేది. పోచమ్మతండా వరకు ఎమ్మెల్యే సహకారంతో బీటీ రోడ్డు నిర్మించారు. గ్రామంలోని రెండు తండాల మధ్య వాగు ఉన్నది. వర్షాకాలం వాగు ప్రవహిస్తే ఎక్కడి వారు అక్కడే ఉండేది. వృద్ధురాలు చనిపోతే వాగు దాటే పరిస్థితి లేక రెండు రోజులు ఇంట్లోనే పెట్టుకొన్నాం. పశువులు, వృక్షులు వాగులో కొట్టుకుపోయారు. బ్రిడ్జి, రోడ్డు నిర్మాణాలతో రవాణా సౌకర్యం ఏర్పడింది. సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.

– శంకర్‌నాయక్, పోచమ్మతండా (కొడంగల్)

చేగురు వెళ్లే రహదారి

తాండూరు మండలంలోని చింపోలి రోడ్డు

వికారాబాద్ మున్సిపల్ పరిధిలో..

తుక్కుగూడ రోడ్డు

మోమిన్‌పేట మండలం.. వెల్చల్ దగ్గర వేసిన బ్రిడ్జి, రోడ్డు

సీఎం కేసీఆర్ పాలనలో రోడ్లు అద్భుతం..

సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు, తండాలకు వెళ్లే రహదారులు బాగుపడ్డాయి. గతంలో గుంతలమయంగా మట్టి రోడ్లు ఉండేవి. వానకాలం వచ్చిందంటే బాధలు వర్ణనాతీతం. స్వరాష్ట్రం ఏర్పడి కేసీఆర్ సారి సీఎం అయ్యాక మట్టి రోడ్లన్నీ బీటీ రోడ్లుగా మారిపోయాయి. గ్రామాలు, తండాల నుంచి మండల కేంద్రాలకు రోడ్లను నిర్మించారు. దీంతో భూములకు సైతం విలువ పెరిగింది. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

– శ్రీనునాయక్, ఉప సర్పంచ్, కొండ్రిగానిబోడుతండా(కడ్తాల్)

మట్టి రోడ్లతో ఎన్నో కష్టాలు పడ్డాం..

ఉమ్మడి రాష్ట్రంలో పల్లెకు తొవ్వలు సరిగా ఉండేవికావు. ఉన్న మట్టి రోజు గుంతలమయంగా ఉండేది. వానకాలం వచ్చిందంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సిందే. బురద రోడ్డులో పడి కాళ్లు, చేతులు విరగొట్టుకున్నవాళ్లు ఉన్నారు. రాష్ట్రం వచ్చాకే సీఎం కేసీఆర్ పాలనలో రోడ్లు బాగుపడ్డాయి. ప్రస్తుతం రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేదు. పల్లెలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టే మళ్లీ అధికారంలోకి రావాలి.

– వెంకటేశ్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్(చేవెళ్లటౌన్)

వికారాబాద్ రోడ్డు డబుల్ అయ్యింది..

వికారాబాద్ నుంచి పరిగి వెళ్లే రోడ్డు డబుల్ రోడ్డు కావడంతో వాహన దారులకు మార్గం సుగమమైంది. వికారాబాద్ నుంచి బుగ్గరామలింగేశ్వరాలయం వరకు డబుల్ రోడ్డు చేశారు. మోమిన్‌పేట, హైదరాబాద్, తాండూరు రోడ్లకు మరమ్మతు పనులు చేశారు. వికారాబాద్ బంగారు మైసమ్మ ఆలయం నుంచి నవాబుపేట వరకు డబుల్ రోడ్డు ఏర్పాట్లైంది. గతంలో ఇబ్బందులు పడిన వాహనదారులకు తిప్పలు తప్పాయి. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

– డి.గోపాల్, రామయ్యగూడ (వికారాబాద్)